జిల్లా కల్కర్టు వారి కార్యాలయము, విజయనగరం

**స్పెషల్ రిక్రూట్‌మెంట్ డ్రైవ్ క్రింద వికలాంగులకు కేటాయించబడిన 3 శాతం బ్యాక్‌లాగ్ ఉద్యోగముల భర్తీకొరకు అనుబంధ నోటిఫికేషన్**

రేఖా నెం ఎ(D.W)/446/2010, తేది. 27-01-2012

సంయుక్త కల్కర్టు మరియు ఛైర్మెన్, టాస్క్‌ఫోర్స్ కమిటీ, విజయనగరం వారి కార్యాలయపు రేఖా నెం. ఎ(D.W)/446/2010 , తేది. 20-11-2011ది ద్వారా స్పెషల్ రిక్రూట్‌మెంట్ డ్రైవ్ క్రింద వికలాంగులకు కేటాయించబడిన 3 శాతం బ్యాక్‌లాగ్ ఉద్యోగముల భర్తీకొరకు తేది.26-11-2011న ఆంధ్రప్రభ తెలుగు దినపత్రిక మెయిన్ ఎడిషన్ నందు మరియు 27-11-2011న వార్త తెలుగు దినపత్రిక మెయిన్ ఎడిషన్ నందు ప్రకటించిన నోటిఫికేషన్‌కు నిమిత్తం ఈ అనుబంధ నోటిఫికేషన్ జారీచేయబడుచున్నది. సదరు నోటికేషన్ నందు పేర్కొనిన అభ్యర్ధుల గరిష్ట వయో పరిమితిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వమువారు జి.ఒ.ఎమ్.ఎస్. నెం. 1, సాధారణ పరిపాలన శాఖ(సేవలు-ఎ) శాఖ, తేది. 02-01-2012 ది ద్వారా డైరెక్ట్ నియామకములు చేయుటకు వయోపరిమితిని 2 సంవత్సరములు పెంచుతూ ఉత్తర్వులు జారీ చేసినందున , ఉద్యోగార్ధులకు అవకశం కల్పించుట కొరకు అభ్యర్ధుల గరిష్ఠవయోపరిమితి 44 సంవత్సరములు నుండి 46 సంవత్సరములుగా పెంచబడినది. అనగా తే.01-07-2011నాటికి 18 సంవత్సరములు పూర్తి కాబడి 46 సంవత్సరములు లోపుగా ఉండవలయను.

పై విధంగా సవరించిన గరిష్ఠ వయోపరిమితితో అర్హత గల వికలాంగ అభ్యర్ధులనుండి తేది.26-11-2011న ఆంధ్రప్రభ తెలుగు దినపత్రిక మెయిన్ ఎడిషన్ నందు మరియు 27-11-2011న వార్త తెలుగు దినపత్రిక మెయిన్ ఎడిషన్ నందు ప్రకటించిన నోటిఫికేషన్‌లో పేర్కొనిన 51 ఖాళీలకు నిర్ణీత ప్రొఫార్మాలో ధరఖాస్తులు కోరడమైనది. మరియు సదరు ప్రచురించిన నోటిఫికేషన్లో తెలిపిన ఇతర నిబంధనలలో ఎటువంటి మార్పు లేదు.

ఇదివరలో ధరఖాస్తు చేసుకొనని అభ్యర్ధులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని ఇప్పుడు ధరఖాస్తు చేసుకొనవచ్చును.

- పూర్తి చేసిన ధరఖాస్తులు సహాయ సంచాలకులు, వికలాంగుల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ, విజయనగరం వారి కార్యాలయమునకు తే. 22-02-2012 సాయంత్రం 5.00 గం॥ లోగా నేరుగా గాని పోస్టలు ద్వారా గాని సమర్పించవలెయును.
- ఇతర వివరములకు 08922 274647 నెంబరుకు సంప్రదించగలరు.
- ధరఖాస్తు నిర్ణీత నమూనా మరియు ఖాళీల వివరములు NIC Website (http://vizianagaram.nic.in) అందుబాటులో ఉంచడమైనది.

సం/- పి.ఎ.శోభ
సంయుక్త కల్కర్టు మరియు
ఛైర్మెన్, టాస్క్‌ఫోర్సు కమిటీ
విజయనగరం జిల్లా

//అసలుకు సరిఅయిన నకలు//

సహాయ సంచాలకులు
వికలాంగుల సంక్షేమ శాఖ, విజయనగరం

## జిల్లా కలక్టరు వారి కార్యాలయము, విజయనగరం

### స్పెషల్ రిక్రూట్‌మెంట్ డ్రైవ్ క్రింద వికలాంగులకు కేటాయించబడిన ఉద్యోగముల భర్తీకొరకు ప్రకటన

రేఖా నెం ఎ(D.W)/446/2010, తేది. 20-11-2011

విజయనగరం జిల్లా నందు వివిధ ప్రభుత్వ శాఖలలో ఈ క్రింద తెలియజేయబడిన వికలాంగులకు కేటాయించబడిన 3 శాతం బ్యాక్‌లాగ్ ఉద్యోగ ఖాళీలు భర్తీ చేయుటకు విజయనగరం జిల్లాకు చెంది. 1.07.2011 తేదీ నాటికి 18 నుండి 44 సంవత్సరముల మధ్య వయస్సుకలిగి, అర్హత గల వికలాంగ అభ్యర్థుల నుండి ధరఖాస్తులు కోరబడుచున్నవి. ది. 15-12-2011 సాయంత్రం 5.00 గంల లోపు ధరఖాస్తులు, సహాయ సంచాలకులు, వికలాంగుల సంక్షేమ శాఖ, కలక్టరేట్ కాంప్లెక్స్, విజయనగరం వారికి పోస్టు ద్వారా గాని, స్వయంగా గాని అందచేయవచ్చును.

| వ. సంఖ్య | పోస్టు పేరు | పోస్టుల సంఖ్య | రిజర్వు చేయబడిన వికలాంగ తరగతి | కావలసిన విద్యార్హతలు |
|---|---|---|---|---|
| 1 | అఫీసు సబార్డినేటు | 8 | అంధులకు - 5 (మహిళలు)<br>బధిరులు-2 (జెనరల్)<br>చలన సంబంధులు-1(జెనరల్ ) | 7వ తరగతి ఉత్తీర్ణత |
| 2 | బి.టి. అటెండర్ | 1 | అంధులకు-1 (మహిళలు) | |
| 3 | ఛైన్‌మెన్ | 1 | అంధులకు-1 (మహిళలు) | |
| 4 | చౌకీదార్ / వాచ్‌మెన్ | 3 | అంధులు -3 (మహిళలు) | 5వ తరగతి ఉత్తీర్ణత |
| 5 | కుక్ | 1 | అంధులు-1(మహిళలు) | తెలుగు చదవడం వ్రాయడం వచ్చియుండవలెను |
| 6 | కుక్ ( షెడ్యూల్ ఏరియా) | 1 | అంధులు-1(మహిళలు) | తెలుగు చదవడం వ్రాయడం వచ్చియుండవలెను ( గిరిజన మహిళ మాత్రమే) |
| 7 | డార్క్‌రూమ్ అసిస్టెంట్ | 1 | అంధులు-1(మహిళలు) | 10వ తరగతి తో పాటు డి.అర్.ఎ. ట్రైనింగ్ |
| 8 | స్వీపర్ | 2 | అంధులు-1(మహిళలు)<br>బధిరులు-1(జెనరల్ ) | తెలుగు చదవడం వ్రాయడం వచ్చియుండవలెను |
| 9 | గ్యాంగ్ మజ్దూర్ | 1 | అంధులు-1(మహిళలు) | |
| 10 | గార్డెనర్ | 1 | అంధులు-1 (మహిళలు) | |
| 11 | కమాటి | 2 | అంధులు -2( మహిళలు) | |
| 12 | కమాటి( షెడ్యూల్ ఏరియా) | 1 | అంధులు -1( మహిళలు) | తెలుగు చదవడం వ్రాయడం వచ్చి యుండవలెను ( గిరిజన మహిళ మాత్రమే) |
| 13 | ల్యాబ్ టెక్నీషియన్ గ్రేడ్-2 | 2 | అంధులు-1(మహిళలు)<br>బధిరులు-1(జెనరల్ ) | 1) ఇంటర్మీడియట్ తరువాత ఒక సంవత్సరం ల్యాబ్ టెక్నీషియన్ కోర్సు.<br>2) 10వ తరగతి తరువాత 2 సం॥ల డి.ఎమ్.ఎల్.టి. కోర్సు.<br>3) ఎం.ఎల్.టి. ఒక పాఠ్యాంశంగా బి.యస్సీ డిగ్రీ,<br>4) 1. బి.జెడ్.సి తో బి.యస్సీ డిగ్రీ ప్రధమ తరగతి ఉత్తీర్ణతో ఎన్.ఐ.ఎమ్.ఎస్. / ఎస్.వి.ఐ.ఎమ్.ఎస్ హైదరాబదు వారిచే జారీచేయబడిన ఎమ్.ఎల్.టి.లో పి.జి. డిప్లమో , 2) బి.యస్సీ. డిగ్రీ ( లైఫ్ సైన్స్ ప్రధ శ్రేణి తో ఎన్.ఐ.ఎమ్.ఎస్. / ఎస్..ఐ.ఎమ్.ఎస్ హైదరాబదు వారిచే జారీచేయబడిన ఎమ్.ఎల్.టి.లో పి.జి. డిప్లమో .<br>5) యు.జి.సి. గుర్తించబడిన విశ్వవిద్యాలయం నుండి క్లీనికల్ బయో కెమిస్ట్రీ కోర్సులో పి.జి. డిప్లమో<br>6) ఇంటర్మీడియట్ ఒకేషనల్ కోర్సుతో పాటు ఒక సంవత్సరం క్లినికల్ శిక్షణ/ అప్రెంటిస్ షిప్ ట్రైనింగ్. |

| | | | | |
|---|---|---|---|---|
| 14 | ఎమ్.పి.హెచ్.ఎ.(ఎఫ్) | 13 | అంధులకు – 5<br>(మహిళలు–2, జెనరల్–3)<br>బధిరులు–5<br>(మహిళలు–2, జెనరల్–3)<br>చలన సంబంధులు–3<br>(మహిళలు–1, జెనరల్–2 ) | 10వ తరగతి లేద దానికి సమానమైన మరియు అంధ్రప్రదేశ్ ప్రభుత్వముచే గుర్తించబడిన 18 నెలల ఎమ్.పి.హెచ్.ఎ.(ఎఫ్) కోర్సు లేదా ఒకేషనల్ ఇంటర్మీడియట్ తో పాటు గుర్తింపుపొందిన ఆసుపత్రినందు ఒక సంవత్సరం క్లినికల్ శిక్షణ పొందియుండవలెను. |
| 15 | ఎమ్.పి.హెచ్.ఎ.(ఎం) | 8 | అంధులకు – 2<br>(మహిళలు–1, జెనరల్–1)<br>బధిరులు–3 (జెనరల్–3)<br>చలన సంబంధులు–3<br>(మహిళలు–1, జెనరల్–2 ) | ఇంటర్/ 10వ తరగతి తో పాటు ఎమ్.పి.హెచ్.ఎ.(ఎం) కోర్సు చేసిఉండవలెను.<br>(ఈ అర్హత గత రిక్రూట్ మెంట్ నందు జారీచేయవడిన నోటిఫికేషన్‌ను అనుసరించబడినది) |
| 16 | పి.హెచ్.మేస్త్రీ | 1 | అంధులు–1 (మహిళలు) | ఇంటర్మీడియట్ ఉత్తీర్ణతో పాటు పబ్లిక్ హెల్త్ మరియు సానిటేషన్ టెక్నాలజీ ట్రైనింగ్ |
| 17 | పి.హెచ్. వర్కర్ | 3 | అంధులకు – 1 (మహిళలు)<br>బధిరులు–1 (జెనరల్)<br>చలన సంబంధులు–1(జెనరల్ ) | తెలుగు చదవడం వ్రాయడం వచ్చియుండవలెను |
| 18 | ఫార్మాసిస్ట్–గ్రేడ్–2 | 1 | అంధులు–1 (మహిళలు) | ఇంటర్మీడియట్ తో పాటు అంధ్రప్రదేశ్ ప్రభుత్వముచే గుర్తించబడిన రెండు సం॥ల ఫార్మసీకోర్సు డిప్లమో చేసియుండవలెను. |
| | మొత్తం | 51 | | |

అభ్యర్థులు ధరఖాస్తుతో పాటు ఈ క్రింది తెలిపిన గజిటెడ్ ఆఫీసరు చేత ధృవీకరించబడిన జెరాక్సు కాపీలు జత చేయవలెను. 1) జిల్లా మెడికల్ బోర్డు వారిచే జారీ చేయబడిన వైద్య ధృవీకరణ పత్రము, 2) ఉద్యోగముయొక్క కనీస విద్యార్హత యొక్క మార్కుల జాబితా, 3) అదనపు విద్యార్హతలు ఉన్నచో అట్టి ధృవపత్రములు, 4) తహశీల్దారు వారిచే జారీచేయబడిన నివాస ధృవ పత్రము కనీసము 7 సంవత్సరములు , 5) ఎంప్లాయిమెంట్ రిజిస్ట్రేషన్ పత్రము, 6) రేషన్ కార్డు / ఓటరు గుర్తింపు కార్డు, 7) పుట్టిన తేదీ ధృవపత్రము, 8) స్టడీ సర్టిఫికేట్లు వరుసగా నాలుగు సంవంత్సరములు మరియు 9) రెండు పాస్ పోర్టు సైజు ఫోటోలు.

ఇతర సూచనలు : *1) గజిటెడ్ అధికారి ధృవీకరణలేని జెరాక్సు కాపీలు అంగీకరించబడవు, 2) వైకల్య శాతం స్పష్టంగా ఉన్న వైద్య ధృవపత్రము మాత్రమే అంగీకరించబడును, 3)Totally Blind / Totally Deaf/ Deaf Mute అని వ్రాయబడినవి అంగీకరించబడును, 4) ధరఖాస్తు చేసినంతమాత్రాన ఉద్యోగ నియామక విషయంలో ఎటువంటి గ్యారంటీ లేదు, 5) సమాచారము/ సందేహ నివృత్తికొరకు అవసరమయినచో ఫోన్ నెం.08922-274647కు, ఫోన్* చెయ్యవచ్చును, 6) ఏ కారణం చేతైనా ఈ ప్రకటన రద్దుపరచుటకు అధికారము కలదు, 7) పై తెలిపిన పోష్టుల సంఖ్య పెరగవచ్చును లేదా తరగ వచ్చును, 8) అర్హతను బట్టి పోస్టులకు వివిడిగా ధరఖాస్తు చేసుకొనవచ్చును.

సం/– పి.ఎ.శోభ
సంయుక్త కలక్టరు మరియు
చైర్మెన్, టాస్క్‌ఫోర్సు కమిటీ
విజయనగరం జిల్లా

//అసలుకు సరిఅయిన నకలు//

సహాయ సంచాలకులు
వికలాంగుల సంక్షేమ శాఖ, విజయనగరం

## ధరఖాస్తు నమూనా

పోస్టు పేరు : ______________________

| పాస్ పోర్టు సైజు ఫోటో |
|---|

1) అభ్యర్థి పేరు : ______________________

2) తండ్రి పేరు : ______________________

3) పూర్తి చిరునామా తో ఫోన్ నెం. : ______________________

4) స్త్రీ / పురుషుడు : ______________________

5) పుట్టిన తేది / వయస్సు : ______________________

6) కులము : ______________________

7) వైకల్య తరగతి మరియు శాతము (అంధులు/బధిరులు/ చలన సంబంధము) : ______________________

8) విద్యార్హతలు : ______________________

9) ఎంప్లాయిమెంట్ రిజిస్ట్రేషన్ నెంబరు మరియు తేది. : ______________________

పైన తెలిపిన వివరములు అన్నియు యదార్ధములనీ, ధృవీకరించబడిన నకళ్ళు అన్ని ఈ ధరఖాస్తు ద్వారా జతపరచితినని అని తెలియచేస్తున్నాను.

ప్రదేశం :

తేది :

అభ్యర్థి సంతకము.